అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 19 జూలై 2025 పేజీలు : 04

# మోసపూరిత 'కూటమి' తీరును ఎండగడదాం..!

- కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు జిల్లా నాయకుల పిలుపు
- వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశంలో వక్తల ఘాటు విమర్శలు
- 'రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో' విజయవంతం చేయాలని సూచన




రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో క్యూఆర్‌కోడ్‌ను ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు,సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు





సమావేశంలో ప్రసంగిస్తున్న శింగనమల సమన్వయకర్త శైలజానాథ్, కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దకోడలు అర్చితారెడ్డి, అనంత వెంకట్రామిరెడ్డి



తాడిపత్రి పట్టణంలో పోలీసుల పహారా..

**తాడిపత్రి, జులై 18, ప్రభాతవార్త:** మోసపూరిత హామీలతో అధికారాన్ని చేజిక్కించుకొని ప్రజలకు మొండిచేయి చూపుతున్న మోసపూరిత కూటమి ప్రభుత్వ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడదామని వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు ఆ పార్టీ కార్యకర్తలకు, గ్రామస్థాయి నాయకులకు, ప్రజా ప్రతినిధులకు పిలుపు నిచ్చారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం తాడిపత్రిలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పలువురు అగ్ర నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఆ పార్టీ అనంతపురం పార్లమెంటరీ పరిశీలకులు మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయ కర్త శైలజానాథ్, వైస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంతవెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సమావేశానికి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరవుతారని కార్యకర్తలు ఉత్సాహంగా తరలివచ్చారు. అయితే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తిమ్మంపల్లిలోని ఆయన స్వగృహంలోనే పోలీసులు నిర్బంధించడంతో ఆయన స్థానంలో ఆయన పెద్దకోడలు అర్చితారెడ్డి హాజరై కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో పోస్టర్లను, క్యూఆర్ కోడ్‌ను నాయకులు ఆవిష్కరించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ 'సూపర్ సిక్స్ పథకాలు అన్నీ అమలు చేసేశామని, వీటి గురించి ఎవరైనా ప్రశ్నిస్తే వారి నాలుక మందమేనని అనుకోవాలని చంద్రబాబు నాయుడు చెప్పడం చూస్తే వారి చర్మమే మందమని జనం అనుకుంటున్నారని తెలిపారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన కోసం, మన పార్టీ కోసం కాకుండా ప్రజల కోసం ఆలోచించి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుంటే జీర్ణించుకోలేని కూటమి ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకుంటోందని ఆయన విమర్శించారు. మనసా,వాచా,కర్మణ మేము మేనిఫెస్టోలో చెప్పిన పథకాలన్నీ అమలు చేస్తామని, దీనికి మేమే భరోసా అని చెప్పి సంతకాలు చేసిన కూటమి నాయకులు ఇప్పుడు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మాట మారుస్తూ..వాటినే త్రికరణ శుద్ధి అనుకోమని ప్రజలను మోసం చేస్తున్నారని శైలజానాథ్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చి 13 నెలలు పూర్తయినా విద్యార్థుల తల్లిదండ్రులు ఇంకా అమ్మఒడి అనే పలుకుతున్నారంటే ఆ పథకం ఎవరు ప్రవేశపెట్టారో ప్రజలందరి మనసులోకి చొచ్చుకొని పోయినట్లే కదా అని, అలాంటి పేరు మార్చిన తల్లికి వందనం పథకం తన కొడుకు లోకేష్ ఆలోచనల నుంచి పుట్టిందని చంద్రబాబు చెబుతున్నాడంటే అంతకంటే మోసం ఇంకొకటి ఉంటుందా అని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో మనం ఓడిపోయినా 40 శాతం మంది ప్రజలు మన వెనుక ఉన్నారని, వారి కోసమైనా మనం పోరాడాలని, అందులో భాగంగానే ఈ రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో అని తెలిపారు. ఓడినా, గెలిచినా నాయకుడనేవాడు ప్రజల పక్షాన నిలవాలని, రాజకీయమంటే ప్రజలకు సేవ చేయడమని మన జగన్‌మోహన్‌రెడ్డి నిరూపిస్తున్నారని అన్నారు. జగన్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని, అందుకోసం సంపద సృష్టిస్తామని ఎన్నికలకు ముందు హామీనిచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించలేక పోయారని విమర్శించారు. చంద్రబాబు సూపర్ సిక్స్ అంటే అవినీతి, అరాచకాలు, హత్యలు, అత్యాచారాలు, అక్రమ కేసులు, అసత్య ప్రచారాలు అని అనంత ఎద్దేవా చేశారు. కేతిరెడ్డి అర్చితారెడ్డి మాట్లాడుతూ ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి మిగతా 3 లో...

# 10 లక్షల కోట్ల అప్పులు..85 లక్షల టన్నుల చెత్త మిగిల్చిపోయారు

- రాష్ట్రంలో ఇక డంపింగ్‌యార్డులు కనిపించవు - మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ
- విదేశీ తరహాలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నాం..ఎమ్మెల్యే దగ్గుపాటి
- డంపింగ్‌యార్డ్‌లో బయోమైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి




డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి, కలెక్టర్ వినోద్‌కుమార్, చెత్త తరలించే పనులను పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, జులై 18 ప్రభాతవార్త**

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి మంచి చేయకుండా 10 లక్షల కోట్లు అప్పు, 85 లక్షల టన్నుల చెత్తను మిగిల్చిపోయారని మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ అన్నారు. అనంతపురం డంపింగ్‌యార్డ్‌లోశుక్రవారం బయో మైనింగ్ ప్రక్రియను ఆయన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. 7 డివిజన్లలో కోటి 70 లక్షలతో డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌తోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ విదేశీ తరహాలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నామన్నారు. నగరంలో 7 డివిజన్లకు సంబంధించిన డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. వైసిపి నాయకులు 3.30 లక్షల టన్నుల చెత్త తరలిస్తామని అవినీతికి పాల్పడ్డారని, 30 ఏళ్ల సమస్యకు పరిష్కారంచూపించబోతు న్నామన్నారు. 12.27 కోట్ల రూపాయలతో 1.68 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేస్తున్నామని, అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డులో చెత్త కనిపించదన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ గ్రాంట్ ఫండ్స్‌ను విడుదల చేయాలని మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేశారు. గతంలో 30 కోట్లు విడుదల చేయగా 4 కోట్లరూపాయల పనులుమాత్రమే చేశారని, మిగిలిన 26కోట్లుమంజూరుచేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తిచేశారు. వెనుకబడిన అనంతపురం జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టణప్రాంతాల్లో ఉన్నడంపింగ్ యార్డుల్లో 85లక్షల టన్నులచెత్తవుందని, దీనిని అక్టోబర్ 2నాటికి పూర్తిగా క్లియర్ చేస్తామన్నారు. ఇప్పటికే 35 లక్షల టన్నుల చెత్తను తీసివేశామన్నారు. రోజుకు 46 వేల టన్నుల చెత్తను తీసివేస్తున్నట్లు మంత్రితెలిపారు. రెండేళ్లలో ఇంటింటికి మంచినీటి కొళాయి కనెక్షన్ వుంటుందని ఆయన స్పష్టం చేశారు. వైసిపి నిర్వాకం వల్ల గతంలో అమృత్ స్కీమ్ వంటి వాటిని వినియోగించుకోలేదన్నారు. అనంతపురం జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని, వాళ్లు రోజుకు 6 వేల టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారని, అనంతపురం డంపింగ్ యార్డ్‌లో 1.65 లక్షల టన్నుల చెత్త మిగిలిపోయిందని, రోజుకు 4 నుండి 6 వేల టన్నుల చొప్పున చెత్తను తొలగిస్తామన్నారు. వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా అనంతపురం జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో 12.3 ఎకరాల డంపింగ్ యార్డ్‌ను మంచి పార్కుగా ఏర్పాటు చేస్తామన్నారు. అమృత్ పథకం కింద 8,500 కోట్లతో ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే రెండు సంవత్సరాలు ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ఇచ్చే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారన్నారు. అనంతపురం నగరంతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం, గుత్తి, కళ్యాణదుర్గం మున్సిపాలిటీల్లో ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల హామీలు వందకు వంద శాతం అమలు చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# యువత భవితకు ఉద్యోగ భద్రత కల్పించడమే మా లక్ష్యం

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు - 20కి పైగా మల్టీ నేషనల్ కంపెనీలతో జాబ్ మేళా - ప్రజా వేదిక జాబ్ మేళాకు విశేష స్పందన




జాబ్ మేళాకు హాజరైన నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం,నిరుద్యోగ యువతీ యువకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం, జూలై 18 ప్రభాతవార్త:** కళ్యాణ్ దుర్గం పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయం ప్రజా వేదికలు శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎమ్మెల్యే సురేంద్రబాబు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కళ్యాణదుర్గం ప్రాంతంలో ఉన్నత చదువులు చదివిన యువత ఎంతో మంది ఉన్నారని, వారికి మంచి ఉద్యోగం కల్పించి వారి జీవితానికి భద్రత కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. కేవలం చదువుకున్న యువతకే కాకుండా ఉపాధి పొందాలనుకునే వారికి కూడా అవకాశాలు కల్పించి వారి జీవితానికి ఒక దారి చూపాలని వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి ఎప్పటికప్పుడు జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని అన్నారు.. శుక్రవారం 20కి పైగా మల్టీ నేషనల్ కంపెనీలు వచ్చాయని వాటి కోసం ఉదయం నుంచి ప్రజావేదకలో 600 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, అందులో 280 మందిని వివిధ కంపెనీలలో ఉద్యోగ అర్హత సాధించారని వారికి కంపెనీ ప్రతినిధులు నియామక పత్రాలు అందజేశారన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సస్పెన్షన్ పై అధిష్టానం పునరాలోచించాలి

## తప్పుడు ఫిర్యాదులే కారణం కొండూరు వేణు

**హిందూపురం జులై 18 ప్రభాతవార్త**



మీడియాతో మాట్లాడుతున్న కె.వి.ఆర్

హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి జెండా పట్టుకుని నిస్వార్థంగా తాను పనిచేస్తే కొందరు తప్పుడు ఫిర్యాదులు నమ్మి అధిష్టానం తనపై సస్పెన్షన్ చర్య తీసుకోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసిందని కొండూరు వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక హిమాని కోల్డ్ స్టోరేజ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వేణు మాట్లాడుతూ 15 ఏళ్లుగా వైసిపి కోసం తాను చేసిన అనేక కార్యక్రమాలను, పడిన కష్టాన్ని వివరాలతో వెల్లడించారు. అధిష్టానం నియమించి న పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేశామని చెప్పారు. మా సోదరి దీపిక గెలుపు కోసం కూడా తమ పని చేస్తే తమపై దుర్మార్గంగా అసత్య ఫిర్యాదులను చేసి సస్పెన్షన్ చేయించారని అన్నారు. జిల్లా అధ్యక్షురాలికి బాధ్యత లేదా.. హిందూపురంలో ఏంజరుగుతుందని పిలిచి ఒక్కసారైనా మాట్లాడాలి కదా అని సూటిగా నిలదీశారు. గతంలో ఎప్పుడూ ఈ దుస్థితి లేదు అన్నారు. తాను ఏమి తప్పు చేశానని వైయస్ జయంతి ఘనంగా నిర్వహించడం మా..? అన్నారు. ఆరోజు తన ప్రసంగంలో తాను ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నానని, తనకు ఇవ్వకపోయినా వేరే ఎవరికీ ఇచ్చినా వారి గెలుపు కోసం పనిచేస్తానని చెప్పానని అధిష్టానాన్ని ధిక్కరించలేదని గుర్తు చేశారు. తనకు జరిగిన తీవ్ర అన్యాయాన్ని పార్టీలో ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారని రెండు రోజులుగా ఎంతోమంది తనకు కాల్ చేసి మాట్లాడారన్నారు. సస్పెన్షన్కు గురైన మరో నాయకులు నవీన్ తో చేతులు కలిపి అధిష్టానంతో చర్చించడం లేదా పోరాడటం చేస్తారా అని ప్రభాతవార్త ప్రతినిధి ప్రశ్నించగా ఆయన నేరుగా సమాధానం చెప్పలేదు. ఇద్దరు మున్సిపల్ కౌన్సిలర్లు కూడా సస్పెండ్ అయ్యారని, వారితో కలిసే పని చేస్తున్నాం కదా అన్నారు. పార్టీ కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని, పోలీస్ కేసులో ఎలాంటి వాటినైనా కార్యకర్తల కోసం ఎదుర్కొంటానని అన్నారు. తన చేతిని కోస్తే రక్తపు చుక్కలు వైయస్ అని.. జగన్ అని కనిపిస్తాయి అని అభివర్ణించారు.

వైయస్సార్ కుటుంబానికి తాను ఎల్లప్పటికీ విధేయుడైనని అన్నారు. అధిష్టానం పునరాలోచించి సస్పెన్షన్ ఎత్తివేసేందుకు పార్టీ పెద్దలతో మాట్లాడతామని అన్నారు. సమావేశంలో లేపాక్షి జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కన్వీనర్ నారాయణస్వామి, సిపిసి సాదిక్, ఎంపీటీసీ శెట్టిపల్లి జగన్, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి హనుమంత్ రెడ్డి, ఆనంద రెడ్డి, సీఎస్పీ నాగరాజు, హబీబ్, రియాజ్,, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదేళ్లు వారు చేయలేనిది ఒక్క ఏడాదిలోనే చేసి చూపిస్తున్నాం

- గ్రామాల్లో అభివృద్ధి, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం
- కేజీబీవీలో 1.60 కోట్లతో అదనపు భవనాల నిర్మాణానికి భూమి పూజ
- ముఖ్యమంత్రి చంద్రబాబు మార్క్ సుపరిపాలన ఇది : ఎమ్మెల్యే పరిటాల సునీత
- సుద్దకుంటపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం




కెజిబివి పాఠశాల అదనపు గదులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సునీత, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలకు పాంప్లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే సునీత

**రామగిరి, జులై 18 ప్రభాతవార్త**

ఐదేళ్ల వైసిపి పాలనలో చేయలేని పనులను ఒక ఏడాదిలోనే చేసి చూపిస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం సుద్ద కుంటపల్లిలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అంతకుముందు రామగిరి కస్తూరిబా పాఠశాలలో రూ.1కోటి 60 లక్షలతో నిర్మిస్తున్న అదనపు భవనాలకు అధికారులు, టిడిపి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. పాఠశాలలో వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం పాఠశాలల్లో ఉన్న అన్ని గదులను పరిశీలించారు. అక్కడున్న ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం సుద్ధకుంటపల్లి గ్రామానికి వెళ్ళగా అక్కడ గ్రామస్తులు, టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే సునీత ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే రామగిరి మండలంలో ఎంత అభివృద్ధి చేశామన్నది ప్రజలకు తెలియజేశారు. పథకాల గురించి కూడా ఆరా తీశారు. తల్లికి వందనం, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల విషయంలో దాదాపుగా అన్నిచోట్ల సంతృప్తి కనిపించిందన్నారు. ఎమ్మెల్యే సునీత దృష్టికి కొన్ని సమస్యలు తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కుంటిమద్ది పంచాయతీలో 2 సీసీ రోడ్లు 32 లక్షల 50 వేలతో నిర్మించామన్నారు. 602 మందికి సంవత్సరానికి 3 కోట్ల 13 లక్షలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ముగ్గురికి 15 లక్షల సీఎం సహాయ నిధి అందిందన్నారు. 19 మందికి 14 లక్షల 83 వేలు సబ్సిడీతో డ్రిప్పు స్ప్రింక్లర్లు అందజేసినట్లు చెప్పారు. తల్లికి వందనం 544 మందికి 70 లక్షలు 72 వేలు అందిందని, 1402 రేషన్ కార్డులు ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఒక రామగిరి మండలంలోనే వివిధ పథకాల కింద రూ.18 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. పాఠశాలల్లో 1 కోటి 67 లక్షలతో సౌకర్యాలు అదనపు గదుల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఇలా చెబుతూ పోతే ఏడాది కాలంలోనే వైసిపి నాయకులు చేయలేని అభివృద్ధి సంక్షేమాన్ని చూపించామన్నారు. ప్రతి గ్రామంలో మనం చేసిన అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందాయన్న సంతోషం కూడా కనిపిస్తోందని అన్నారు. రానున్న నాలుగేళ్లలో అన్ని చెరువులకు నీరు అందించడంతోపాటు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ లైసెన్స్‌ను పునరుద్ధరించాలని జర్నలిస్టుల ప్రదర్శన

- జిల్లాకలెక్టరేట్ ఎదుట నిరసన - జిల్లా కలెక్టర్‌తో ఏపీయూడబ్ల్యూజే నేతలు భేటీ
- ఆర్డిటి సేవలు కొనసాగించేందుకు కసరత్తు జరుగుతోందన్న కలెక్టర్ వినోద్ కుమార్







కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు , కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు, ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, జూలై 18 ప్రభాతవార్త బ్యూరో**

పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులు, విద్యార్థులు, ఇతర వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటి సేవల యథాతథంగా కొనసాగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అనంతపురంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలని, ఇందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లి కేంద్ర పెద్దలు, సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రెస్‌క్లబ్ నుంచి సప్తగిరి సర్కిల్, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగించారు. కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనంతపురం జిల్లాకలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి అనంతపురం జిల్లాలో ఆర్డిటి చేసిన సేవలను, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆశయాలను వివరించారు. జిల్లాతో ఆర్డిటికి ఉన్న అనుబంధాన్ని, సామాజిక స్పృహతో చేస్తున్న కార్యక్రమాలను, పాత్రికేయులకు చేస్తున్న సేవా కార్యక్రమాలను కలెక్టర్‌కి తెలియజేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఆర్డిటి సేవలు జిల్లాలో కొనసాగేందుకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కసరత్తు జరుగుతోందని తెలిపారు. తాను కూడా నివేదిక పంపాల్సి వస్తే తప్పకుండా ఆర్డిటి యొక్క విశిష్టతను వివరిస్తానని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే అనంతపురం జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య, గౌరవాధ్యక్షులు రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి, ఐజేయూ సభ్యులు శ్రీనివాసులు, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆయుఫ్ ఆర్డిటి సేవలను కొనియాడారు. విద్యా, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో జిల్లా ప్రజలకు ఆర్డిటి సేవలందిస్తోందని, జర్నలిస్టులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించిందని చెప్పారు. ఆర్డిటిని రక్షించండి-అనంతను కాపాడండి అంటూ నినాదాలు చేశారు. ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్ పునరుద్ధరించి యధావిధిగా ఆర్డిటి సేవలు కొనసాలేగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్ కోసం ఆర్.డి.టీ కొత్తగా దరఖాస్తు చేసుకున్నప్పటికీ లైసెన్సు మంజూరులో జాప్యం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ఒక బృందంగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర పెద్దలు, సంబంధిత ఉన్నతాధికారులపై ఒత్తిడి పెంచాలని ఏపీడబ్ల్యూజే నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.బాబు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కే.రామచంద్ర, చలపతి, కేపి కుమార్, జీవి, బాల, రంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తిప్పేస్వామి, లోకరాజు, లింగప్రసాద్, శ్రీరాములు, ట్రెజరర్ చౌడప్ప ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జ్ ఎస్.అక్బర్, విశాలాంధ్ర బ్యూరో సనప రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు మార్కండేయులు, ఆనంద వర్ధన్ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, మల్లేష్, రాము, రాజశేఖర్, మియా సాహెబ్, శివయ్య, రమణ, పామిడి మల్లి, నారాయణస్వామి, ప్రజాపతి, ఎం.ఆంజినేయులు, బిల్లే అకులప్ప, సామ్నా జిల్లా అధ్యక్షుడు దేవిడ్‌తో పాటు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చారు.

# బడి పిల్లలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలి

హిందూపురం జులై 18 ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కేశవులు

శ్రీ సత్య సాయి జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య వారి 28వ "సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య " బడి పిల్లల జాతీయ ఆరోగ్య అవగాహనా కార్యక్రమం శుక్రవారం స్థానిక డి.బి. కాలనీ లోని భాష్యం పాఠశాల నందు ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యం లో నిర్వహించినట్లు సమాఖ్య అధ్యక్షులు, కార్యక్రమం కో ఆర్డినేటర్, హిందూపురం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్లు కె.కేశవులు, కార్యదర్శి డా. రామచంద్రరావు, డా. ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమంలో పిల్లల ఆరోగ్యానికి ఇంటిలో అమ్మ చేసిన ఆహారం మాత్రమే భుజించడం, ఆరోగ్యానికి హానికరమైన రంగు, రుచి, వాసన ఇచ్చే కెమికల్స్ వున్న ఆహారం, శీతల పానీయాలు, అధిక మోతాదులో షుగర్ కలిపివున్న పళ్ళ రసాలు, అధిక క్రొవ్వు, ఉప్పు, తీపి ఆహారానికి దూరంగా ఉండడం, మొబైల్ ఫోన్ కు దూరంగా (రోజుకు 2 గంటలు మించకుండా) ఉండాలని సూచించారు. రాత్రి 10 గంటలకెల్లా నిద్రకు ఉపక్రమించడం, సీజన్లో లభ్య మయ్యే వివిధ రకాలు పండ్లు తినడం మొదలగు విషయాలు సవివరముగా పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా పిల్లలకు వివరించారు.

## నూతనంగా బదిలీపై వచ్చిన ఎఎన్ఎంలు

బ్రహ్మ సముద్రం జులై 18 ప్రభాతవార్త


బదిలీపై వచ్చిన ఏఎన్ఎంలు

మండల పరిధి లోని పిల్లలపల్లి బైరసముద్రం, ఎరడికెర, వేపులపర్తి 2 సచివాలయాలకునూతనంగా ఏఎన్ఎంలు బదిలీపై వచ్చారు. పిల్లలపల్లి సచివాలయానికి ఉమా బైరసముద్రం సచివాలయానికి సన్నలింగమ్మ ఎరడికెర సచివాలయానికి రోజా, వేపులపర్తి 2 సచివాలయానికి సువర్ణమ్మ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ కు వారు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. కర్ణాటక మారుమూల ప్రాంతమైన బ్రహ్మసముద్రం మండలంలోని ప్రజలకు మెరుగ్గా వైద్య సేవలు అందించాలని తెలుపుతూ వారికి అభినందనలు తెలియజేశారు. అయితే వెస్ట్‌కోడిపల్లి, కన్నేపల్లి, బ్రహ్మసముద్రం పాల వెంకటాపురం సచివాలయాలకు ఏఎన్ఎంలు ఎవరు రాలేదు. మారుమూల ప్రాంతమైన బ్రహ్మసముద్రం మండలానికి వైద్య సేవలు అందించడానికి ఏఎన్ఎం లను వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## దొడగట్టలో నెల్సన్ మండేలా జయంతి

కళ్యాణదుర్గం, జూలై 18 ప్రభాతవార్త


నెల్సన్ మండేలా జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

గాంధీ మార్గమైన శాంతి, అహింసాయుతంగా దక్షిణాఫ్రికా దేశానికి పూర్తి స్థాయి స్వాతంత్ర్య అందించడం ప్రపంచానికి ఆదర్శనీయమని సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశులు పేర్కొన్నారు. శుక్రవారం దొడగట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశులు అధ్వర్యంలో నెల్సన్ మండేలా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నోబెల్ శాంతి బహుమతి, భారతరత్న పురస్కార గ్రహీత, నల్లజాతి సూరీడు నెల్సన్ మండేలా ప్రపంచాన్ని ప్రభావితం చేసిన శక్తి అన్నారు. వర్ణ వివక్షతకు, ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా జీవితాంతం ప్రజాసేవలో అంకితమయ్యారు. ఆంగ్లేయులు మండేలాను 30సంవత్సరాల జైలుశిక్ష విధించారు. ఈ కాలంలో పుస్తక ప్రేమికుడయ్యారు. మండేలా పోరాటానికి భారతదేశం పూర్తి మద్దతునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం చంద్రశేఖర్ రెడ్డి, రాజన్న, జయలక్ష్మి, మనోహర్, విజయకృష్ణ, నాగలత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిపై అవగాహన పెంచుకోండి : సూపర్వైజర్ అశోక్

కనేకల్లు జూలై 18 ప్రభాతవార్త



క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ దృశ్యం

ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పిస్తే క్షయ వ్యాధిని( టిబి ) అంతమొందించవచ్చని టిబి సూపర్వైజర్ అశోక్ తెలిపారు. కనేకల్ మండల పరిధి లోని హనకనహాళ్ గ్రామంలోని ప్రజలకు క్షయ వ్యాధిపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ట్యూబర్ క్యులోసిస్ అనే సూక్ష్మ క్రిమి వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. క్షయ వ్యాధి సోకిన తర్వాత వెంటనే చికిత్స తీసుకోకపోతే అతడి నుంచి మరి కొంతమందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉందన్నారు. సాధారణ వ్యక్తులు కన్నా హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఈవ్యాధి భారిన పడతారని వ్యాధి సోకిన వెంటనే చికిత్స తీసుకోవాలన్నారు వ్యాధి పట్ల అవగాహన రోగుల్లో ఉంటే వ్యాధిని అంతమొందించవచని తెలిపారు. సకాలంలో చికిత్స పొందని పక్షంలో సాధారణ క్షయమందులకు లొంగని మొండి క్షయవ్యాధిగా మారుతుందన్నా రు. క్షయవ్యాధి లక్షణాలు దీర్ఘకాలంగా దగ్గు రావడం, జ్వరం, బరువు తగ్గుట, ఆకలి లేకపోవడం, అలసట, శ్వాస ఆడక పోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం లాంటివిఉంటే వెంటనేడాక్టర్ను సంప్రదించాలన్నారు. క్షయ వ్యాధిపట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్వైజర్ అశోక్ తో పాటు వైద్యుల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

గుమ్మఘట్ట జూలై 18 ప్రభాతవార్త


మృతి చెందిన ఇస్మాయిల్

విద్యుత్ ఘాతంతో ఓవ్యక్తి మృతి చెందాడు వివరాలు... మండల పరిధిలోని కలుగోడు గ్రామానికి చెందిన ఇస్మాయిల్ (35) (భార్యతో పాటు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు) శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని కోట ఏరియాలో ఇల్లు నిర్మాణ పనులు చేస్తుండగా మిద్దెపై ఉన్నటువంటి విద్యుత్ తీగలు తగిలి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు సంఘటనను కుటుంబ సభ్యులు తెలుసుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు కుటుంబానికి యజమానిగా పెద్దదిక్కుగా ఉన్న ఇస్మాయిల్ మృతి చెందడంతో కుటుంబం శోకసంద్రం లో మునిగిపోయింది కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ

### టిడిపి నాయకులు శరబన్న గౌడ

కనేకల్లు జూలై 18 ప్రభాతవార్త


కరపత్రాలు పంచుతున్న తెదేపా నాయకులు

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాల్యం శరబన్న గౌడ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం ఆయన సందర్భంగా మాల్యం గ్రామం నందు ఇంటింటికీ తిరిగి కరపత్రాలని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శరభన్న గౌడ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చి సంవత్సరం గడిచిన సందర్భంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంతమంది పిల్లలు పాఠశాలకు వెళ్లిన వారందరికీ తల్లికి వందనం వర్తింపజేసి ఆసరాగా తెదేప నిలిచిందన్నారు. ఎన్నడూ లేని విధంగా హెచ్.ఎల్.సి మరమ్మత్తులు నూతన వంతెనలు పల్లెల్లో సిసి రోడ్లు పశువులకు నీటి తొట్టెలు పశువుల షెడ్లు ఇలా అనేక పథకాలతో తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శరబన్న గౌడ ఎస్సీ సెల్ ఎల్లప్ప జిలాన్ భాష విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు బదిలీ

కంబదూరు, జూలై 18 ప్రభాతవార్త,


బదిలీ అయిన సచివాలయం ఉద్యోగులకు రిలీవింగ్ ఆర్డర్లు ఇస్తున్న దృశ్యం

కంబదూరు మండలం వ్యాప్తంగా సచివాలయాల పరిధిలో 5 సంవత్సరాలకు పైగా పనిచేసిన 50 మంది గ్రామ వార్డ సచివాలయాల ఉద్యోగులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు బదిలీ అయిన ఉద్యోగులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తిప్పయ్య శుక్రవారం రిలీవింగ్ ఆర్డర్లు అందజేశారు. అంతేకాకుండా ఇతర ప్రాంతాల నుండి కంబదూరు మండలానికి బదిలీపై వచ్చిన 25 మంది సచివాలయ ఉద్యోగులను విధుల్లోకి చేర్చుకున్నట్లు ఎంపీడీవో తెలియజేశారు. గత ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు ప్రొబేషన్ డిక్లేర్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించిందంతో పాటు,స్థానిక మండలంలోనే పోస్టింగ్ ఇచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సచివాలయ ఉద్యోగులు సొంత మండలాల్లో విధులు చేపట్టకూడదని నియమ నిబంధనలతో ఇతర మండలాలకు బదిలీలు చేపట్టిన విషయం తెలిసిందే.

## ధర్మవరం ప్రభుత్వాస్పత్రిలో మౌళిక వసతుల మరమ్మత్తులు ప్రారంభం

### పనులను పర్యవేక్షించిన బీజేపీ నాయకులు హరీశ్ బాబు

ధర్మవరం, జూలై 18(ప్రభాతవార్త)


ప్రభుత్వాస్పత్రి ఆవరణంలో బోరు మరమ్మత్తులను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు హరీష్



ధర్మవరం ప్రభుత్వాస్పత్రిలో గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన మౌళిక వసతులు, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ వాటి మరమ్మత్తులకు శ్రీకారంచుట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆస్పత్రిలో మౌళిక వసతుల మరమ్మత్తుల పనులను మొదలు పెట్టారు. ఈ పనులను బీజేపీ నాయకులు హరీష్ పర్యవేక్షించారు. గత పదేళ్లగా మరమ్మత్తులు లేకుండా నిరుపయోగంగా ఉన్న మంచినీటి బోరు. అలాగే నాలుగేళ్లగా పూడిపోయి పనిచేయని డ్రైనేజీ వ్యవస్థలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించే పనులు చేపట్టారు. వీటిని పరిశీలించిన అనంతరం హరీష్ మాట్లాడుతూ....ఆస్పత్రిలో రోగులకు కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలో ఉన్నతాధికారులతో కలిసి మరమ్మత్తులను చేయించడం జరుగుతుందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజాప్రయోజనాలపై దృష్టిపెట్టిందన్నారు. ప్రజలు విశ్వాసంతో వైద్యం పొందే వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ తిప్పేంద్రనాయక్, డాక్టర్ మాధవి, బీజేపీ పట్టణ అద్యక్షుడు జింకాచంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబుళేశ్లు. నాయకులు శ్యామరావు,బిల్లేశ్రీనివాసులు, పోతుకుంటరాజు, లక్ష్మీనారాయణ, జూటూరు వెంకటేశ్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది సంక్షేమ పథకాలు పై విస్తృత ప్రచారం

అమరాపురం జూలై 18 ప్రభాతవార్త

మండల పరిధిలో గౌడనకుంట గ్రామం నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ముఖ్య నాయకులుటిడిపి పంచాయతీ కన్వీనర్ నాగరాజ్, మార్కెట్ డైరెక్టర్ విరుపాక్ష, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్, మండల క్లస్టర్ కో కన్వీనర్ చెన్నప్ప, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు, బూత్ కన్వీనర్ రామలింగప్ప, నగేష్ ,రమేష్ రెడ్డి, టైలర్ గోవింద, మల్లికార్జున, డీలర్ నాగరాజ్, అశోక్ కుమార్, నవీన్ కుమార్ సీనియర్ నాయకులు హనుమంతరాయప్ప తదితరులు ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమిప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా టిడిపి మండలకన్వీనర్ కృష్ణమూర్తి , ప్రధాన కార్యదర్శి నాగరాజులుమాట్లాడుతూ ఏడాదిలో చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను నిరుపేదల కోసం చేపట్టినట్లు వివరించారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమం పేద ప్రజల కోసమే చేపట్టుతున్నట్లు వారు వివరించారు.


కరపత్రాల పంపిణీ దృశ్యం



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడ మాసం ప్రత్యేక పూజలు

కళ్యాణదుర్గం, జూలై 18 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గం పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా ప్రత్యేక అలంకరణలతో విశేష పూజలు నిర్వహించినట్లు స్థానిక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారు ప్రత్యేక అలంకరణతో దర్శనమివ్వగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కంబదూరు మండల ఎంపీడీవో గా తిప్పయ్య

కంబదూరు, జూలై 18, ప్రభాతవార్త


ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరిస్తున్న తిప్పయ్య

కంబదూరు మండల పరిషత్ ఎంపీడీవో గా తిప్పయ్య బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న తిప్పయ్యకు ఈనెల 16 వ తేదీన జిల్లా స్థాయి ఉన్నత అధికారులు కంబదూరు ఎంపీడీవో గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా పనిచేసిన సూర్యనారాయణ పలు కారణాలతో సెలవులో వెళ్లినట్లు తెలుస్తోంది.

## మానవ అక్రమ రవాణా ఏ రూపంలో జరిగినా అరికట్టాల్సిన బాధ్యత అందరిది...!


మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తున్న రైల్వే అధికారులు

ధర్మవరం, జూలై 18(ప్రభాతవార్త)

మానవ అక్రమ రవాణా ఏ రూపంలో వచ్చినా అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ధర్మవరంరైల్వేస్టేషన్ మేనేజర్చల్లా నరసింహనాయుడు అన్నారు. ఈనెల 30వతేదీన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జరుగుతున్న మాసోత్సవాలలో భాగంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు శుక్రవారం ధర్మవరం రైల్వే స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ధర్మవరం స్టేషన్ మాస్టర్ నరసింహనాయుడు మాట్లాడుతూ..మహిళలు, బాలల అక్రమరవాణ లేని సత్యసాయిజిల్లాగా మనం చూడాలంటే అక్రమ రవాణా నివారణలో అందరూ సమిష్టిగా బాధ్యత తీసుకోవాలన్నారు. భిక్షాటన చేయించడానికి, వెట్టిచాకిరీచేయించడానికి, వ్యభిచార వృత్తిలో దించడానికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగించుకోవడానికి అక్రమ రవాణా చేస్తారన్నారు. అక్రమరవాణా బారిన పడిన వారి జీవితం చిన్నాభిన్నమవుతుందన్నారు. ఎక్కడైనా ఎవరైన మాయమాటలు చెప్పి మోసాలు చేయాలని చూస్తే వెంటనే 100 నెంబర్ కు చైల్డ్ లైన్ 1098 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం జస్ట్ రైట్స్ సంస్థ సహకారంతో సమత స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో రైల్వేఎస్ఎం అధ్యక్షతన ఆర్పీఎఫ్ సీఐ నాగేశ్వరరావు. జీఆర్పీఎస్ సహకారంతో మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జీఆర్పీఎస్ ఐ వెంకటేశ్వరరెడ్డి, ఆర్పీఎఫ్ ఎస్ఐ కోటేశ్వరరావు, సమత స్వచ్ఛందసంస్థ జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శ్రీనివాసులునాయుడు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌ను తనిఖీ చేసిన రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్...

ధర్మవరం రూరల్ జూలై 18 ప్రభాతవార్త

పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో భాగంగా ఆర్డీవో బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత, ప్రయాణికుల నిరీక్షణ గదుల స్థితి, తాగునీటి సదుపాయాలు, సైన్‌బోర్డులు, వెలుతురు, భద్రతా ఏర్పాట్లు, చంటి బిడ్డలకు పాలు ఇచ్చు గది, ప్రయాణికుల భద్రత, ఆర్టీసీ ఆవరణంలో తినుబండారాలు ధరలపై, పార్సిల్ కార్యాలయమును టికెట్ కౌంటర్లను మరుగుదొడ్ల పరిశుభ్రతను మౌళిక వసతులపై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ ఆర్టీసీ అధికారులతో సిబ్బందితో మాట్లాడుతూ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మరుగుదొడ్లు, పారిశుధ్యం బస్సులు సకాలంలో రాకపోకలు, టైమ్ టేబుల్ ప్రదర్శనపై శ్రద్ధ ప్రజల ఫిర్యాదులను స్వీకరించే పద్ధతులు సరైన విధంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరుగుతున్న విస్తృత ప్రయత్నాలలో ఓ భాగమని ఆర్డిఓ తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ సేవలపై ప్రజల కు నమ్మకం విశ్వాసం కల్పించడమే ఈ తనిఖీ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ తనిఖీలో ఆర్డిఓ మహేష్ తో పాటు డిపో మేనేజర్ సత్యనారాయణ, కార్గో పర్యవేక్షణ అధికారి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.


బస్టాండ్ ఆవరణలో తనిఖీ నిర్వహిస్తున్న ఆర్డీవో మహేష్

# ఆర్థిక, వ్యవసాయ మంత్రులను కలిసిన టీడీపీ నాయకులు

### -వివిధ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన నాయకులు


రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి పుష్పగుచ్చం అందిస్తున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని సచివాలయంలో శుక్రవారం వారు మంత్రులను మర్యాదపూర్వకంగా కలుసుకొని వివిధ సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రేగటి నాగరాజు, ఎన్.విజయభాస్కర్, లాయర్ శీనప్ప, మోపిడి గోవిందు, బి.ప్రతాప్‌నాయుడు, చాబాల ఎర్రిస్వామి, దుష్యంత్, చాబాల రామాంజి తదితరులు ఉన్నారు.


వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కలిసిన టీడీపీ నాయకులు

## దుర్గా భవాని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

### -అమ్మవారిని దర్శించుకొని ఒడి బియ్యం సమర్పించిన భక్తులు

ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త



పట్టణంలోని వెలుగు కార్యాలయం పక్కనగల దుర్గా భవాని అమ్మవారి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆషాడ మాసం అష్టమి 4వ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించిన అనంతరం విశేషంగా అలంకరించి మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి అర్చనలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భవాని ఫర్టిలైజర్స్ యజమాని ఈశ్వర్‌రెడ్డి కుటుంబం పాల్గొన్ని అమ్మవారికి విశేష పూజలు చేయించగా ఆలయ కమిటీ భక్తులకు తీర్థప్రసాదాలు అందించింది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలమత్తూరు, జూలై 18 ప్రభాతవార్త

మండలంలోని మొరంపల్లి 33/11 కెవిసబ్‌స్టేషన్‌పరిధిలోని మొరసలపల్లి, దిగువపల్లి తాండ, మొరంపల్లి ఇండస్ట్రియల్ ఫీడర్లకు శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అత్యవసర మరమ్మతుల నిమిత్తం ఈ వెసులుబాటు అవసరమైందన్నారు. వినియోగదారులు, రైతులు, పరిశ్రమల యాజమాన్యం సహకరించాలని కోరారు.

# టిడిపి సుపరిపాలన ప్రచారం అంతా భూటకం

### - పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో టిడిపిపై మండిపడ్డ సమన్వయకర్త టిఎన్ దీపిక - వైసిపి క్రమశిక్షణ కలిగిన పార్టీ...నేతల సస్పెన్షన్ మా పరిధి అంశం కాదు - చంద్రబాబు మోసాల్ని వివరించే క్యూఆర్ కోడ్ ఆవిష్కరించిన పార్టీ నేతలు - సమావేశానికి భారీగా హాజరైన కార్యకర్తలు






సమావేశంలో మాట్లాడుతున్న టిఎన్ దీపిక , క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న వైసిపి నేతలు


సమావేశంలో పాల్గొన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

చిలమత్తూరు, జూలై 18 ప్రభాతవార్త

సుపరిపాలనలో తొలి అడుగు అంటూ టిడిపి చేస్తున్న ప్రచారం అంతా భూటకమని, హిందూపురంలో పరిపాలన అన్నదే లేదని వైసిపి సమన్వయకర్త టిఎన్ దీపిక మండిపడ్డారు. శుక్రవారం మండలంలోని మరవకొత్తపల్లి సమీపంలోని విరాట్ ప్యాలెస్‌లో "బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ" చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా వైసిపి మండల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మేనిఫెస్టోని గుర్తుకుతెస్తూ బాబుచేసిన మోసం వివరించి క్యూఆర్‌కోడ్‌ను నేతలుఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ హిందూపురంలో అభివృద్ధి పేరిట 92కోట్లు మంజూరుఅయ్యాయని ప్రచారం చేసుకుంటున్నా టిడిపినేతలు మంజూరైన డబ్బు దేనికి ఖర్చు చేశారో చెప్పాలన్నారు. చేయని పనులకు బిల్లులు చేయించుకునే సంస్కృతికి తెరతీశారని కేవలం నేతల జేబులు నింపుకోవడానికి కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య వైద్యానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇస్తూ మెరుగైన సౌకర్యాలు కల్పించారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసే పనిలో పడిందన్నారు. ఎక్కడ చూసినా దోపిడీలు, దౌర్జన్యాలు హిందూపురం నియోజకవర్గంలో సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్లు హామీలు మాటలకే పరిమితమయ్యాయన్నారు. రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఈ సందర్భంగా ఆమె మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ మెడలు వంచి వారితో పని చేయించేందుకే వైసిపి నడుం బిగించిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో పలువురు వైసిపి నేతల సస్పెన్షన్ అంశం తమ పరిధిలోనిది కాదని అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం అన్నారు. తమకు ఏ నేతను కూడా పోగొట్టుకునే ఉద్దేశం లేదని వాటి క్రమశిక్షణకు లోబడి ఎవరైనా వ్యవహరిస్తే ఇలాంటి చర్యలు తీసుకునే పరిస్థితి వచ్చేది కాదని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. పార్టీ నుండి సస్పెండ్ అయిన నేతల విషయంలో తమ పాత్ర ఏమీ లేదని నవీన్‌నిశ్చల్, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆమె కొట్టి పారేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత వేణురెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, వైసిపి మాజీ మున్సిపల్ ఛైర్మన్ బలరామిరెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తమరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, వైసిపి రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్‌రెడ్డి, గిరిధర్‌రాజు, లేపాక్షి మండల కన్వీనర్ అహ్మద్, వైస్ ఎంపిపి అంజనరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ప్రభాకర్ ఒడ్డి, మద్దిపి లక్ష్మినారాయణ, వెంకటరెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, శేషాద్రిరెడ్డి, జెబిఉల్లా, తదితరులు పాల్గొన్నారు.

03ATP18_03ATP18.qxd 18-07-2025 PM 11:21 Page 1



# కలెక్టరేట్ ఎదుట 2003 డీఎస్సీ టీచర్ల నిరసన

## - మద్దతు తెలిపిన పలు ఉపాధ్యాయ సంఘాలు

అనంతపురం న్యూటౌన్, జూలై 18 ప్రభాతవార్త

కేంద్ర, ప్రభుత్వ మెమో 57ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అర్హత గల ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తింప చేసి వారికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట 2003 డీఎస్సీ టీచర్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానం అమలు తేది (01.09.2004)కి ముందే నోటిఫికేషన్ వెలువడి, పరిపాలన, ఇతరత్రా కారణా లవలన సిపిఎస్ అమలు తరువాత విధులలో చేరిన ఉదో గ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం వెలువరించిన మెమో 57ను అమలు చేయాలని కోరుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వంలోని పెద్దలకు, వివిధ శాఖల మంత్రులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల వారికి, సచివాల య అధికారులకు, శాసన సభ, శాసన మండలి సభ్యులకు అనేక రకాలుగా వినతి పత్రాలు సమర్పించి తగిన న్యాయం చేయాలని కోరామ న్నారు. మరొకవైపు భారతదేశంలోని సుమారు 16 రాష్ట్రాలలోని ప్రభుత్వ ఉద్యోగులకు (గోవా, కర్నాటక, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, చత్తీస్ ఘడ్, ఢిల్లీ, గుజరాత్, మధ్య ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఒడిస్సా, అస్సాం మొదలు గునవి) కేంద్ర ప్రభుత్వం వెలువరించిన మెమో 57ను అమలు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించగా, అక్షర క్రమంలో మొదట్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇంకా మెమో 57ను అమలుపై తగిన ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా డిఎస్సీ-2003 ఉపాధ్యాయుల ఫోరం, రాష్ట్రములోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఇచ్చిన వినతులపై స్పందించిన ప్రభుత్వం, మెమో 57కు అనుగుణంగా వివిధ శాఖలలో విధులలో చేరిన ఉద్యోగుల వివరాలు సేకరించి ఆర్థిక శాఖ వద్ద ఫైలు నెం. 1273065 గా సంవత్సర కాలం అక్కడే ఉందన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని ముగ్గురు ఐఎఎస్ అధికారులకు మెమో 57ను అమలు చేస్తూ స్వయానా జిఓ ఆర్‌టి నెం.2140 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్‌సి.ఎ) డిపార్ట్‌మెంట్ తేదీ 01.11.2023 ఉత్తర్వులని విడుదల చేసి ఒకే రాష్ట్రములో అత్యున్నత అధికారులకు ఒక న్యాయం, దిగువ స్థాయిలో ఉండే ఉద్యోగ, ఉపాధ్యాయ,



మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు



హాజరైన 2003 డిఎస్సీ టీచర్లు

పోలీసులకు ఒకన్యాయంలా వ్యవహరించడం జరిగిందన్నారు. తప్పనిసరి పరిస్థితులలో ప్రభుత్వా నికి మా నిరసనను తెలియ జేసే ఉద్దేశ్యంతో డిఎస్సీ-2003 ఉపాధ్యా యుల ఫోరం, ఆంధ్రప్రదేశ్ నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వటం జరిగిం దన్నారు. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లా శాఖ పక్షాన జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు నిరసన కార్యక్రమం, అనంతరం జిల్లా కలెక్టరుకు వినతి పత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, పురుషోత్తం ఏపిటిఎఫ్ నాయకులు పాపిరెడ్డి, వెంకటేష్, సిరాజ్, యుటిఎఫ్ గోవిందులు, సుధాకర్, లింగమయ్య, ఎస్‌టియు రమణారెడ్డి, రామాంజ నేయులు ఆప్టా వెంకటరత్నం, గోపాల్ రెడ్డి, వైయస్సార్ టిఎఫ్ నాగిరెడ్డి, ఎస్ఎల్‌టిఏ శివానందరెడ్డి, ఆపస్ ఎర్రిస్వామి, సురేష్, పిఆర్‌టియు పురుషోత్తం రెడ్డి, పండిత పరిషత్ హనుమేష్, జియుఎస్ రవీంద్ర నాయక్, ఫోర్టో చైర్మన్ శ్రీనివాస్, పిఇటి, పిడి అసోసియేషన్ అక్కులప్ప, సిపిఎస్ రామన్న మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోరం నాయకులు మధు ప్రసాద్, మారుతి ప్రసాద్, నాగభూషణ, శ్రీనివా సులు, సాయినాథ్ రెడ్డి, కట్టయ్య, ప్రసన్నలక్ష్మి, వరదరాజులు, ఎర్రిస్వామి, ఆదినారాయణ, నాగేంద్ర, రామ్మూ ర్తి, సుదర్శన్, చంద్ర, రాజశేఖర్, హాజీవలి, రామకృష్ణ, 2003 డిఎస్సి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాజ్యోతిబా పూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జులై 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని మహాత్మా జ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని అనంతపురం జిల్లా మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలల కన్వీనర్ జి.అస్రత్ వలి తెలిపారు. అనంతపురం జిల్లాలో బాలికలకు నార్పల, డి.హీరేహాల్, గోనబావి అలాగే బాలురకు కుందుర్పి, కొనకొండ్ల మహాత్మా జ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో ఖాళీగా ఉన్న 5, 6, 7, 8, 9వ తరగతులలో వివిధ కేటగిరిలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఈ నెల 19వ తేది నుంచి 22వ తేదిలోపు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5వ తరగతిలో ప్రవేశం కొరకు ఎంజెపి వి-సిఇటి-2025 ప్రవేశ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ అండ్ రోస్టర్ ప్రకారం సీట్లను భర్తీ చేస్తారు. కావున 5వ తరగతిలో సీటు కోరువారు వి-సిఇటి-2025 ర్యాంకు కార్డును పైన క నబర్చిన గురుకుల పాఠశాలలోట్ల సమర్పించాలి.

అలాగే 6, 7, 8, 9వ తరగతులలో ప్రవేశం కొరకు ఈ నెల 23వ తేదిన కొనకొండ్ల పాఠశాలలో ఉదయం 10:00 గంటల నుంచి 12:00 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్, రోస్టర్ ప్రకారం వారి తరగతులలో సీట్లను కేటాయిస్తారు. దీని కోసం విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం లక్షకు మించరాదన్నారు. 6, 7, 8, 9వ తరగతులలో మిగిలిపోయిన సీట్ల వివరాలు నార్పల బాలికల పాఠశాలలో 5వ తరగతిలో బిసి-బి-03, బిసి-డి-02, బిసి-ఇ-01, ఎస్సీ-గర్ల్స్-3-01, 7వ తరగతిలో ఎస్సీ-02, బిసి-ఇ-01, 9వ తరగతిలో బిసి-డి-01, ఎస్టీ-01 మొత్తం 12 కలవన్నారు. డి.హీరేహాల్ పాఠశాలలో 5వ తరగతిలో ఓసి-01, బిసి-ఎ-02, బిసి-బి-01, బిసి-డి-01, బిసి-ఇ-01, ఎస్సీ-జిఆర్-1-01, ఎస్సీ-గర్ల్స్-2-02, ఎస్సీ-గర్ల్స్-3-03, ఎస్టీ-01, ఆర్ఫాన్-1, 6వ తరగతిలో బిసి-ఎ-01, ఎస్టీ-01, 7వ తరగతిలో బిసి-బి-01, 9వ తరగతిలో బిసి-డి-01 మొత్తం 18 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. గోనబావి బాలికల పాఠశాలలో 5వ తరగతిలో బిసి-ఎ-01, ఎస్సీ-గర్ల్స్-2-02, ఎస్టీ-01, మొత్తం 04 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. కొనకొండ్ల బాలుర పాఠశాలలో 5వ తరగతిలో ఓసి-01, ఎస్సీ-గర్ల్స్-2-02, 7వ తరగతిలో ఓసి-01, బిసి-ఇ-01, 8వ తరగతిలో ఓసి-01, ఎస్సీ-01, ఎస్టీ-01, 9వ తరగతిలో బిసి-డి-01, ఆర్ఫాన్-01 మొత్తం 9 ఖాళీ ఉ న్నట్లు తెలిపారు. కుందుర్పి బాలుర పాఠశాలలో 5వ తరగతిలో బిసి-బి-03, బిసి-ఇ-01, ఎస్సీ గర్ల్స్-2-04, ఎస్టీ-01, 7వ తరగతిలో బిసి-ఎ-01, బిసి-బి-01 మొత్తం 11 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. సీట్ల భర్తీ కౌన్సిలింగ్ జరిగేలోపు ఖాళీ పడు అన్ని సీట్లకు ప్రవేశపరీక్ష ద్వారా సీట్లు భర్తీ చేయబడునన్నారు. పూర్తి వివరాలకు అనంతపురం జిల్లా మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్ జి.అస్రత్ వలి ఫోన్ నెంబర్ 9866559653, 9908755127లో సంప్రదించాలని కోరారు.

# సమాచారహక్క చైతన్య వేదిక రాష్ట్ర,జిల్లా కమిటీలు ఏర్పాటు

బుక్కరాయసముద్రం జూలై 18 ప్రభాతవార్త

ప్రజా చైతన్యం కోసం-పారదర్శక పాలనకోసం ప్రజల చేతిలో వజ్రాయుధం లా పనిచేసే సమాచార హక్కు చట్టం అనంతపురం జిల్లాలో గత కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తుంది.ఈ తరణంలో శుక్రవారం సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర కమిటీలు,జిల్లా కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.ఇందులో సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా రాయల కొండయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎ.ప్రసాద్ తోపాటు 14 మందిని కమిటీ సభ్యులను ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది,కమిట సభ్య లుగా పైన కనపరచినవారితోపాటు రాష్ట్ర కమిటీలో పి.శ్రీరాములు గౌరవా ధ్యక్షులు, ఎ.పోతలయ్య, కోశాధికారి, సాయివరప్రసాద్ ఆర్గనైజింగ్ సెక్రట రీ,సుదర్శన్‌రెడ్డి, లీగల్ అడ్వజర్,వి. గుర్రప్ప ఉపాధ్యక్షులు,రమణ ఉపాధ్యక్ష లు,వెంకటేష్ కార్యదర్శి, అమర్ యాదవ్ కార్యదర్శి,నాగరాజు సహాయ కార్యదర్శి,కె.గంగాధర్ సహాయకార్యదర్శి, రవికాంత్ సహాయకార్యదర్శి ఇసీ మెంబర్లగా ఎన్.సత్యనారాయణ,ఎం అమర్‌నాథ్, యూసూప్‌ను ఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిం ది.సమాచారహక్క చైతన్యవేదిక జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్,చలపతి ప్రధాన కార్యదర్శి,తిరుపాలు కోశాధికారి, ఉపాధ్యక్షులుగా రామాంజినేయులు, నరసింహులు,పిజి నల్లప్ప, కార్యదర్శిలుగా శిరసాల భాస్కర్, ఆర్. చంద్రశేఖర్, ఆశా రాణి మహిళా అధ్యక్షు రా లు, సహాయ కార్య దర్శిలు పవన్‌కుమార్, వెంకట నారాయణ,ఇసీ మెంబ ర్లగా నాగరాజు,శంకర్, చెన్నకేశవ, ఓబిలేసు, మనోహర్, సాంబశివారావు, ఆదినారాయణ, యశ్వంత్‌లను ఏకగ్రీవ ంగా ఎన్నుకోవడం జరిగింది.



సమాచారహక్క చైతన్యవేదిక నూతన రాష్ట్ర,జిల్లా కమిటీసభ్యులు

# ఆర్ ది టి కి ఎఫ్ ఆర్ సి ఏ పునరుదించాలి

అనంతపురం రూరల్, జులై 18 ప్రభాతవార్త :

అనంతపురం జిల్లా లో గల ఆర్ డి టి కి ఎఫ్ సి ఆర్ ఏ కేంద్ర ప్రభుత్వం పునరుదించాలని కోరుతూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాలి అని కోరుతూ కేంద్ర హో మంత్రి అమిత్ షా కి ఉమ్మడి అనంతపురం జిల్లా లో 63 మండలాలో ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డ్స్ ఈ నెల 26 తేదీ వరకు ఈ కార్యక్రమం ఆర్డీటీ అభిమానులు మరియు విద్యార్థులు నిర్వహించే ఉద్యమం లో భాగంగా అనంతపురం రాప్తాడు మండలంలో ఈ రోజు ఏపీ మోడల్ స్కూల్ విధ్యార్థులు పోస్ట్ కార్డ్స్ రాసి వాటిని తీసుకొని ప్రదర్శన ద్వారా పోస్ట్ బాక్స్ వరకు వెళ్లి విద్యార్థులు పోస్ట్ కార్డ్స్ ను పోస్ట్ బాక్స్‌లో వేసినారు. విధ్యార్థులు మాట్లాడుతూ విద్యా రంగానికి ఆర్డీటీ సహాయం అందించడం లో ఆర్డీటీ పాత్ర ఎంతో కీలకమని, మా పాఠశాలలో కూడా స్వయ రక్షణ లోబగంగా కరాటే, యోగా, మొదటి అంశాలు ఉచితంగా శిక్షన ఇచ్చా రు. కరోనా సమయం లో మా స్కులు శానిటైజర్లు , ఇతర మౌళి క సౌకర్యాలు కల్పిం చారని బాలి కలు చెప్పారు, ఆర్డీటీ కోసం లక్ష పోస్ట్ కార్డ్స్ ఉద్యమంలో జిల్లాలోని విద్యార్థులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరా రు. ఈకార్యక్రమంలో రాప్తాడు ఆర్డీటీ అభిమానుల సంఘం నాయకులు రాచానపల్లి సుబ్రహ్మ ణ్యం, అంజినేయులు, మన్నీల గోపాల్, తేజ,వెంకట రాముడు. వరి మడుగు విక్రమ్. న్యాయవాది ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు.

# భానుప్రకాష్ వ్యాఖ్యలు దారుణం

అనంతపురం రూరల్ 02 జులై 18 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యేల్లో కాసింత అయినా ఇంగితం లేదని. మహిళలను ఎలా మాట్లాడాలో తెలియదా అని ఎంపీపీ సుబ్బర హేమలత ప్రశ్నించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాజీ మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మం డిపడ్డారు. ఒక నీచ మనస్తత్వం కలిగిన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటే మహిళల పట్ల గౌరవంగా ఎలా ఉంటారని.జన్మనిచ్చిన తల్లే అతన్ని దూరం పెట్టింది అంటే అర్థం అతను ఎంత మానవత్వం లేని మనిషో ఆరోపించారు. యావత్ సభ్యసమాజం తలదించుకునేలా మాజీ మంత్రి రోజాని చెప్పలేని మాటలు మాట్లాడడం బాధాకరమన్నారు. నిత్యం ప్రజాసేవలో తరించే రోజాని అంత జుగుప్సా కరమైన పదజాలం వాడిన ఎమ్మెల్యేపై కఠిన చర్య లు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు ఇప్పటికీ నగరిలో జనానికి రోజానే కనిపిస్తారు తప్ప.. ఎమ్మెల్యే ఒకరు ఉన్నారు అని టీడీపీ వాళ్ళకు తప్ప జనా లకు తెలియదన్నారు. ఇలా ఏదో ఒకటి మాట్లాడి హైప్ చేసుకోవాలనిస్తే వైస్సార్సీపీ మహిళవిభాగం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఇటీవల నెల్లూరులో నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఏదో అన్నాడని మహిళా కమీషన్ ఆఘమేఘాల మీద స్పందించిందని.మరి రోజాని ఇంత దారుణంగా మాట్లాడిన భానుప్రకాష్ విషయం లో ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు ఏమో ఆడవాళ్ళను ఎవరైనా అసభ్యంగా మాట్లాడితే అదే వారికి లాస్ట్ డే ...వెరీ సీరియస్ అని వార్నింగ్ ఇచ్చారని మరి సీఎం ఇప్పుడు ఏమి సమాధానం చెబుతారని... డిప్యూటీ పవన్ కళ్యాణ్ సారు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ? ఆయన కళ్ళు మూసుకున్నాడ ? అన్నా రు. కరకట్ట నుంచే అపోజిషన్‌లో ఉన్న మహిళలను మానసి కంగా కుంగ దీసేలా మాట్లా డండి అని మీరే ఆదేశాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహి ళా హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించకపోవడం బాధాకరమన్నారు.



ఎంపీపీ హేమలత

# సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ప్రధాన కార్యదర్శి జి.నరసింహ చౌదరి

ఆత్మకూరు జూలై 18 ప్రభాతవార్త

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.నరసింహ చౌదరి పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని పి.యాలేరు,పి.కొత్తపల్లి గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికి నిర్వహించారు.ఈ సందర్భంగా తెదేపా నాయకులు,కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమ పథకాలును వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఆహర్నిశల కృషిచేస్తుందనా న్నరు.గ్రామల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకునా న్నమన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం ప్రజా సంక్షేమం కోసమే తపన పడుతున్నారని తెలిపారు.గ్రామంలో గల దళితులు, గిరిజనలు,వెనకబడిన తరగతుల ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు.ప్రభుత్వ పథకాలు అమలు అడిగి తెలుసుకున్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రజా సమస్యల న్నింటిని నమోదు చేసికొని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిపోతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యూనిట్ ఇన్‌ఛార్జ్ ఉపేంద్ర చౌదరి,గ్రామ కమిటి అధ్యక్షులు రవితేజ,బూత్ కమిటి ఇన్‌ఛార్జ్ మురళి,కో కన్వీనర్ కోట్ల మహేష్, తెదేపా,నాయకులు లోకనాథ్‌రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, తెదేపా నాయకురాలు జయశీల, కార్యకర్తలు బోయ బొమ్మయ్య, వంశీ,మారెప్ప, ఓబుళపతి,నాగరాజు,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



పి.యాలేరులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్న తెదేపా నాయకులు,కార్యకర్తలు

## కృష్ణదేవరాయ జయంతిని అధికారికంగా నిర్వహించేలా చర్యలు చేపట్టండిపురపాలక శాఖ మంత్రి నారాయణ కు విన్నవించిన బలిజ సంఘం నాయకులు

అనంతపురం వైద్యం జూలై 18 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవ రాయ జయంతిని ప్రభుత్వం అధికారం పూర్వకంగా ప్రకటించి నిర్వహించాలని పురపాలక శాఖ మంత్రి నారాయ ణ ను, అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ లకు అనంతపురం రాయల సీమ బలిజ మహా సంఘం నాయ కులు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చేసిన మంత్రిని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సంఘం అధ్యక్షుడు మున్నా నగర శంకరయ్య ఆధ్వర్యంలో కలసి సన్మానించిన అనంతరం వారు మాట్లాడుతూ బలిజ కార్పొరేషన్ ద్వారా కల్యాణ మండపం నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పాములాయి వెంకటేశ్వర్లు, బళ్లారివెంకటరాముడు, ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్, యువజన అధ్యక్షులు రమేష్, గౌరవ సలహాదారులు సురేష్, ఉపా ధ్యక్షులు రామకృష్ణ నాగభూషణం లింగమయ్య స్వామి, సహాయ కార్య దర్శి చలపతి, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, ముత్యాలు, మధుసూదన్, రామాంజ నేయులు, రంగనాయకులు నాగరాజు వీరన్న పాండురంగ పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న గంజాయితో ఎక్సైజ్ శాఖ సిబ్బంది

## గంజాయి పట్టివేత నిందితుడి పరారీ, వాహనం స్వాధీనం

అనంతపురం వైద్యం జులై 18 ప్రభాతవా ఆనంతపురం గ్రామంలో ఎన్టీఆర్ కాలనీలో షికారి శీన అక్రమంగా విక్రయిస్తున్న 4 18 గ్రాముల గంజాయిని ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ షికారి కాలనీలో గంజాయి విక్రం సాగుతుందని సమాచారంతో తనిఖీలు చేపట్టగా నిందితుడు గంజాయి రవాణా చేస్తున్న వాహనాన్ని వదిలివేసి పారిపోయి నట్లు తెలిపారు నిందితుడి ఆచూకీ కోసం వెతుకుతు న్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా అమ్మకం నేరమని ఇలాంటి చర్యలు ఎవరు తీసుకోవద్దని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ లక్ష్మి సుహాసిని, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అనంతపురం ఎం సత్యనారా యణ, ఎస్సైలు నరేష్, జయనరసింహ మరియు సిబ్బంది రమేష్ బాబు, నాగ ముని, మారుతి మరియు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న గంజాయితో ఎక్సైజ్ శాఖ సిబ్బంది

## బాధిత కుటుంబానికి బాసటగా

### - రాము కుటుంబానికి రూ.2.50 లక్షల అందించిన వడ్డెర నేతలు

అనంతపురం కల్చరల్, జులై 18 ప్రభాతవార్త

ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఆలకుంట రాము అనే వ్యక్తికి శ్రీ వెంకటరమణస్వామి బోర్‌వెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ద మారెప్ప, ఉపాధ్యక్షులు దళవాయి వెంకటనారాయణలు శుక్రవారం బాధిత రాము కుటుంబానికి రూ.2.50 లక్షలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బోర్‌వెల్స్ వృత్తిపై ఆధారపడి రాము జీవించేవాడని, పని సమయంలో డస్ట్ (పౌడర్) వల్ల ఊపిరితిత్తులు పాడయ్యాయన్నారు. ఆపరేషన్‌కు రూ.50 లక్షలు ఖర్చవు తుందని వైద్యులు సూచించారన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాము తనకున్న ఆస్తులు, బోరుబండి అన్ని అమ్ముకున్నా చాలని దీన స్థితి అన్నా రు. ఈ నేపథ్యంలో సభ్యులందరూ తమవంతు సహకారంగా ఈ ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. బోర్‌వెల్స్ అసోసియేషన్ ఆలకుంట రాము విషయంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ఆ కుటుంబానికి అందేలా కృషి చేస్తామని హామీనిచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ దళవాయి కదిరప్ప, ఆలకుంట కిశోర్, ఆలకుంట రవి, దళవాయి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు ఆర్థిక సాయం అంద జేస్తున్న దృశ్యం (ఇనసెట్‌లో బాధి తుడు చికిత్స పొందుతున్న దృశ్యం)

## బాలికల వసతి గృహంలోని సమస్యలను పరిష్కరిస్తాం - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జులై 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెజిబివి టైప్-4 బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఎంపిడిఓ భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్ వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో వార్డెన్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు సమయపాలన కచ్చితంగా పాటించాలని మరోసారి ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. చెడిపోయిన మోటారును పరిశీలించి వెంటనే రిపేరీ చేయించాలని అధికా రులను ఆదేశించారు. వసతి గృహం చుట్టూ ఉన్న కంపచెట్లను తొలగిం చాలని ఉపాధిహామీ అధికారులకు తెలిపారు.ఇంకా హాస్టల్‌లో ఏవైనా సమస్య లు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థినీలకు తెలిపారు. ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి, టీచర్ శిరీష, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, పంచాయితీ సెక్రెటరీ ఓబిరెడ్డి, టీడీపీ నాయకులు కాయల రమణ, నగరూరు పెద్దన్న ఫకృద్దీన్, నవీన్‌కుమార్, కాయల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మోటర్‌ను పరిశీలిస్తున్న ఎంపిడిఓ భాస్కర్

# ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి చేయండి

### - నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవు - వంకరాజుకాల్వలో పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు

పామిడి, జులై 18 ప్రభాతవార్త

ప్రజారోగ్యాల పరిరక్షణకు అత్యదిక ప్రాధాన్యతను ఇస్తున్న ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థ ద్వార ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు పేర్కొ న్నారు. మండల పరిదిలోని వంకరాజుకాల్వలో శుక్రవారం పర్యటించిన జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు ఎస్‌డబ్ల్యూపిసి షెడ్, త్రాగు నీటి ట్యాంకును పరిశీలించారు. ఇంటింటికి చెత్త సేకరణ, త్రాగునీటి సరఫరా, ఐవీఆర్ఎస్ కాల్స్ గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకుంటూ వారి నిర్వాహణపై అవగాహణ కల్పించారు. ప్రతిరోజు ఉదయం 7 గంటలలోపు ఇంటింటికి చెత్త సేకరణలో పాల్గొనాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలియజేశామని తదనంతరం చెత్త సేకరణ ఫోటోలను డిపిఆర్‌సీ యాప్‌లో అప్లడ్ చేయాలని ఆదేశాలివ్వటం జరిగిందన్నారు. గ్రామానికి సంబందించిన పంచాయతీ కార్యదర్శి గైర్వాజరు కావటం పట్ల ఆగ్రహించిన జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు ఆయనకు షోకాజ్ నోటీసును జారీ చేశామన్నారు. ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లలో తడిచెత్త పొడిచెత్తను వేరుగా చేస్తూ వర్మీకంపోస్ట్ తయారీ విధానాన్ని ప్రయోగా త్మకంగా అమలు చేస్తున్న క్రమంలో ఇంటింటికి చెత్త సేకరణను పకడ్బందీగా చేపట్టాలని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.



చెత్త సేకరణపై అవగాహణ కల్పిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు.

## 20న లయన్స్‌క్లబ్ ఉచిత కంటి మెగా వైద్యశిబిరం

పామిడి, జులై 18 ప్రభాతవార్త

శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం నందు ఈనెల 20న ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆసంస్థ వ్యవస్థాక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, అద్యక్షులు రఘువీర్‌రావు శుక్రవారం 'ప్రభాతవార్త' ద్వార తెలిపా రు. బెంగుళూరు శంకర కంటి అసుపత్రి కంటి వైద్యనిపుణులు కంటిచూపు మందగించిన వారిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేస్తూ అవసరమైతే ఆపరేషన్లకు రెఫర్ చేసి ఆసుపత్రి వారే ప్రత్యేక బస్సుల్లో బెంగుళూరుకు తీసుకెళ్ళి ఆపరేషన్ల అనంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు చేరుస్తారని తెలియజేశారు. కంటి వైద్యశిభిరానికి హాజరయ్యే వారంతా ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు తీసుకుని రావాలని ఉచిత కంటి మెగా వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, రఘువీర్‌రావు కోరారు.





.డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్‌రావు.

## ఆరోగ్యకరమైన ఓటరు జాబితా తయారీకి సూచనలు ఇవ్వండి

### - ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు

శింగనమల, జులై 18 ప్రభాతవార్త

ఆరోగ్యకరమైన ఓటరు జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సూచనలు ఇవ్వాలని శింగనమల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అఖిల పక్ష పార్టీల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్ల కన్నా ఎక్కువ ఉంటే బైఫర్ కేషన్ చేసి మరో బూత్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపుతున్నామని ఆయన తెలిపారు. అందులో శింగనమల -4, గార్లదిన్నె-2, బుక్కరాయసముద్రం-10, నార్పల-1, పుట్లూరు-2, అదనంగా బూతులు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శేషారెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు అబీబాఖానం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్, మండల కార్యదర్శి మ ధు యాదవ్, వైఎస్ఆర్‌సిపి తరుపున నీలం భాస్కర్, ఎన్.వి.నారాయణ, తెలుగుదేశం పార్టీ తరుపున పసుపుల శ్రీరామిరెడ్డి, మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, బిజెపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి, ఆరు మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లికార్జునుడు

## రక్తానికి సంబంధించి గ్లూకోస్, క్రియాటినైన్ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, జులై 18 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అనంతపురంలో సన్ రే హాస్పిటల్ సౌజన్యంతో బయో కెమిస్ట్రీ విభాగంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి రక్తానికి సంబంధించి గ్లూకోస్, క్రియాటినైన్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది రక్త నమూనాలను ఇచ్చారని ప్రిన్సిపాల్ పద్మ విభాగాధిపతి, నాగజ్యోతి ర్మయి తెలియజేశారు. కార్యక్రమంలో సన్ రే హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం వేగం పుంజుకోవాలి

## ఆత్మకూరు మండల తెదేపా నాయకులతో పరిటాల శ్రీరాం

ఆత్మకూరు జులై 18 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం గ్రామాల్లో చేపట్టుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం వేగ ం పుంజుకోవాలని ఆత్మకూరు మండల తెదేపా నాయకులు,కార్యకర్తలకు ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరాం సూచించారు.శుక్రవారం అనంతపురంలో గల తన క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ కే,ఎస్,ఎస్,పోలింగ్ బూత్, యూనిట్,క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో నాయకులు,కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం అమలపై పోలింగ్ బూత్‌ల వారిగా అరాదీ శారు. ఐదేళ్లపాటు వైసీపీని ఎదుర్కొని మనం అధికారంలోకి వచ్చామన్నారు. రాష్ట్ర ఆర్థికంగా ఎంతో లోటు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోనే అనేక సంక్షే మం,అభివృద్ధి కార్యక్రమాలును అమలు చేస్తున్నారన్నారు.గతంలో 2014 నుంచి 2019 వరకు తెదేపా ప్రభు త్వం చేసిన సంక్షేమం,అభివృద్ధిని ప్రజలకు సరిగా వివరించ లేకపోయ మన్నారు. దీంతో 2019 ఎన్నికల్లో ఓటమిని చవిచూసామన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండకుండా తొలి ఏడాదిలోనే ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ అధిష్టానం ఆదేశించిందన్నారు. పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్క రూ పాటించాలన్నారు. సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా మనం ప్రజల్లోకి వెళ్లెందుకు మంచి అవకాశమని, ఇంకా ప్రజలకు ఏమైనా చేయాలన్నది తెలుసుకోవచ్చున్నారు. ప్రభుత్వాన్ని ప్రజలకు అవసరమైనవి అడిగే అవకావం ఉంటుందని పరిటాల శ్రీరాం అన్నారు.ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమంలో నిర్లక్ష్యం తగదని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని నిర్ణీత గడువు లోపు టార్గెట్ చేరుకోవాలని తెదేపా నాయకులకు,కార్యకర్తలకు సూచి ంచారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు తెదేపా నాయకులు కందుల ఓబుళపతి, రామదాసు, అక్కులప్ప ,అదెప్ప, బాబా, సూరి, మహేష్,బొమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి,ఉపేంద్ర చౌదరి,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరాం

# మోసపూరిత 'కూటమి' తీరును ఎండగడదాం..!

( మొదటి పేజీ తరువాయి ) త్వరలోనే వస్తారని, గ్రామస్థాయి నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలబడతారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు తాత్కాలికమేనని ఆమె అన్నారు. తాడిపత్రిలో ఎక్కడాలేని విధంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని, కోర్టు ఆదేశాలు ఒకూడా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆమె తెలిపారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొణదల రమేష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్స న్ గిరిజమ్మ, మైనారిటీ నాయకులు ఫయాజ్‌బాషా, మహిళా నాయకురాలు పేరం స్వర్ణలత రాష్ట్ర ప్రభుత్వ తీరును, తాడిపత్రిలో అధికార పార్టీ నాయకుల తీరును ఎండగట్టారు. ఈ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం కావడంతో అటు నాయకులు, ఇటు కార్యకర్తల్లో నూతనో త్సాహం నింపింది.

ఈ సమావేశం విజయవంతం అవడం పట్ల కార్యక్రమా నికి తరలివచ్చిన రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకట్రామిరెడ్డి, సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, కన్వీనర్ సంజీ వరాయుడు, కాసా చంద్రమోహన్, గ్రీవెన్స్ కన్వీనర్ శివ ప్రసాద్, సూర్యనారాయణరెడ్డి, మాజీ పీఎ హరినాథరెడ్డి, రామేశ్వరరెడ్డి, సాకే చంద్రశేఖర్, డీవీ కుమార్, రంగేశ్వరరెడ్డి, రామాంజినేయులు రెడ్డి, కొర్రపాడు రామకృష్ణారెడ్డి, కొట్టె వెంకట్రామిరెడ్డి,ఔకు నాగరాజు, పఠాన్ ఫరూక్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

04ATP18_04ATP18.qxd 18-07-2025 PM 11:09 Page 1



## సుపరిపాలన కార్యక్రమంలో అనంతపురం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలుపుదాం

### - పార్టీ నాయకులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు

### - సుపరిపాలన ఇన్‌చార్జ్ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో పార్టీ సమావేశం


మాట్లాడుతున్న మంత్రి నారాయణ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జూలై 18 ప్రభాతవార్త

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం మొదటి స్థానంలో వుండే విధంగా పార్టీ నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. సుపరిపాలన ఇన్‌చార్జ్ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు, కార్పోరేటర్లు, మాజీ కార్పోరేటర్లు, రాష్ట్ర కమిటీ, జిల్లా నగర కమిటీలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, మహిళా నాయకులు పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో 91 వేల కుటుంబాలు వున్నాయని మనం ప్రతి కుటుంబాన్ని కలవాల్సిన అవసరం వుందన్నారు. రెండు రోజుల నుండి వేగం పుంజుకుందన్నారు. మరో 12 రోజులు మాత్రమే గడువు ఉందని ఖచ్చితంగా ప్రతి డివిజన్‌లో నాయకులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గంలో 292 బూత్‌లు వున్నాయని ప్రతిరోజు బూత్‌లో కనీసం 40 చేసినా మనం టార్గెట్ రీచ్ అవుతామని ఎమ్మెల్యే అన్నారు. కెవిఎస్‌లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం టాప్ ప్లేస్‌లో ఉండేదని అదే తరహాలోనే సుపరిపాలన కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుతం నగరాభివృద్ధికి మంత్రి నారాయణ పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని సుపరిపాలనకు ఆయన ఇన్‌చార్జ్ మంత్రిగా వున్న నేపథ్యంలో మనం మరింత కష్టపడి అనంతపురం నగరానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణాలకు సంబంధించి కూడా మంత్రికి విజ్ఞప్తి చేశారు. సుపరి పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి నారాయణ నాయకులకు సూచించారు.

## పుట్టపర్తి అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు


కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, జూలై 18, ప్రభాతవార్త

పుట్టపర్తి అభివృద్ధికి మున్సిపల్ కౌన్సిల్ ల్ సభ్యులు అధికారులు అందరూ కలిసి పనిచేయాలని శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి సూచించారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడు తూ పన్నులు వసూళ్లలో మున్సిపాలిటీ వెనుకబడిందన్నారు. వసూలు చేయకపోతే అభివృద్ధి ఎలా సాధ్యమన్నారు. పాలకమండలి సభ్యులు అధికారులు సంయుక్తంగా పన్నుల వసూలు చేయాలన్నారు. వచ్చే నవంబర్ లో సత్య సాయి 100 వ జయంతి ఉత్సవాలు జరగనున్నాయని దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులకు ఏ అసౌకర్యం కలగకుండా పుట్టపర్తికి నూతన శోభ తేవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పట్టణంలో త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధం పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యలపై చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు పనిచేయాలన్నారు. గత కౌన్సిల్లో చర్చించిన సమస్యలు ఎంతవరకు పరిష్కరించారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇప్పటికే పడమటి గేటు రహదారి నిర్మాణానికి 88 లక్షలు మంజూరు అయిందని పనులు జరుగుతున్నాయి అన్నారు. జాయ్ అలుకాస్ కంపెనీ ద్వారా చిత్రావతి సుందరీకరణ కు రూ.1.20 కోట్లు మంజూరు కానున్నా యన్నారు. అలాగే ఇటీవల కొత్తచెరువు పర్యటనలో జయంతి ఉత్సవాలకు అభివృద్ధి పనులకు రూ.105 కోట్లు ప్రతిపాదించగా సానుకూలంగా ముఖ్య మంత్రి చంద్రబాబు స్పందించారన్నారు. మున్సిపాలిటీలో ఇటీవల మరణించిన పారి శుద్ధ్య కార్మికుల కుటుం బాలలో ఐదు మందికి కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఎమ్మెల్యేకి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి, కౌన్సిల్ తరఫున కమిషనర్ క్రాంతి కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు తిప్పన్న, శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సూర్య గౌడ్, సాయి గీత, వెంకట రవణమ్మ, లక్ష్మీ నరసమ్మ, జయప్ప తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

### - జిల్లా ఎస్‌పి పి.జగదీష్ చేతుల మీదుగా రూ.4,63,200 చెక్కులు అందజేత


హోంగార్డు కుటుంబసభ్యులకు చెక్కు అందచేస్తున్న జిల్లా ఎస్‌పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, జూలై 18 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత నెలలో వేర్వేరుగా అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబాలకు శుక్రవారం జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ఆర్థిక సాయం అందించారు. సత్యసాయి జిల్లాకు చెందిన హోంగార్డు బి.తిరుపాల్‌నాయక్ కుటుంబానికి జిల్లా హోంగార్డుల ఒక్కరోజు వేతనం నుండి 4,33,200 రూపాయలు, ఫ్లాగ్ ఫండ్ కింద 10 వేలు, అనంతపురం జిల్లాలో పని చేస్తూ మరణించిన లక్ష్మీరెడ్డి కుటుంబానికి ఫ్లాగ్ ఫండ్ కింద 10 వేలు,శ్రీసత్యసాయి జిల్లా హోంగార్డుగా పని చేస్తూ చనిపోయిన నరసింహులు కుటుంబానికి 10 వేలు ఫ్లాగ్ ఫండ్ కింద ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబర్‌లో శుక్రవారం అందచేశారు. ఉమ్మడి జిల్లా హోంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతిచెందిన సహచర హోంగార్డు కుటుంబాలకు అందచేయడం అభినందనీయమని ఎస్‌పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్‌పి నీలకంఠేశ్వర్‌రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు పవన్‌కుమార్, రాముడు, ఆర్ఎస్ఐ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సమస్యలు పై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణకు వినతి


మంత్రి కి వినతి పత్రం అంద జేస్తున్న సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు

అనంతపురం జులై 18 ప్రభాతవార్త

జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి, నారాయణకి గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల జేఏసీ అనంతపురం జిల్లా తరుపున వినతి పత్రం అందించడం జరిగింది. శుక్రవారం మంత్రికి ప్రధాన సమస్యలు అయినటువంటి గ్రామ వార్డు సచివాల ఉద్యోగులందరికీ వెంటనే ప్రమోషన్ కల్పించి అందరికీ సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ ఏర్పాటు చేయాలని వినతి చేశారు. కొంతమందికి రూ.32,000 పైగా రూ.34,000 లకు పైగా బేసిక్ నిర్ణయించి మిగతా ఉద్యోగులకు కేవలం రెండు ఇంక్రిమెంట్లతో ఇక బేసిక్ ప్రమోషన్ కూర్చో పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తు ఒదని దాని ద్వారా ఉద్యోగులు చాలా వరకు నష్టపోతారని ఒకే డీఎస్సీ ద్వారా నియమితులైనటువంటి గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులందరికీ ఒకే రకమైన బేసిక్ పే ప్రధానంగా సీనియర్ అసిస్టెంట్ చేసే నిర్ణ యించాలని మంత్రికి వివరించారు. మంత్రి సాను కూలంగా స్పందిస్తూ ఇప్పటికే మీ పదోన్నతుల ఫైళ్ల మీద సంతకం చేయడం జరి గిందని, ఈ నెల 24వ తేదీన జరగబోయే క్యాబి నెట్ సమావేశంలో కూడా చర్చించి నిర్ణయం తీసుకుం టామని మంత్రి గారు చెప్ప డం జరిగింది ఈ కార్యక్ర మంలో భాగంగా గ్రామ వా ర్డు సచివాలయ ఉద్యోగుల అనంత పుర జిల్లా జేఏసీ తరఫున సుధాకర్, లక్ష్మినా రాయణ, ముత్యాలు రాజు, వరప్రసాద్, మల్లికార్జున, శివ శంకర్, రామకృష్ణ, మహేష్ నాయక్,సిరాల చంద్ర, వీరనారప్ప నారాయణస్వామి, వినయ్, నరేష్, రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్


వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా, జూలై18, ప్రభాతవార్త ప్రతినిధి

విధుల్లో నిర్లక్ష్యంగా, బాధ్యతారహితంగా ప్రవర్తించిన అధికారులకు, సిబ్బందికి కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పి4, పి జి ఆర్ ఎస్, వసతి గృహాల తనిఖీ తదితర అంశాలపై ఆర్డీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు, ఎంపీడీవో లతో జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించే ముందు విస్తృత ప్రచారం చేయాలని, గ్రామంలోని ప్రజలందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సదరు గ్రామ సభలలో బంగారు కుటుంబాలను, ఆదర్శులను గుర్తించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర విజన్ లో భాగంగా అధికారులు తప్పక ఆయా మండల పరిధిలోని వసతి గృహాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి ట్యాంకులను సకాలంలో శుభ్రపరచే విధంగా ఆయా మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని అలాగే సంబంధిత ఆర్డీవోలు పర్యవేక్షించాలని అన్నారు. ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, సేవలపై ఫీడ్ బ్యాక్ లను సేకరించాలని అన్నారు. వసతిగృహాల్లో ఉన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. సం క్షేమ అధికారులు తరచూ వసతి గృహాలను విజిట్ చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందు సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని తప్పక కాచిన నీటిని చల్లార్చి త్రాగాలని అన్నారు. అధికారులందరూ వారి ప్రధాన స్థానంలో ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. వసతి గృహాలలో కచ్చితంగా మెను ప్రకారం భోజనం అందించాలన్నారు. వసతి గృహాలలో వందకు వందశాతం అడ్మిషన్లు అయ్యే లా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వసతి గృహాలలో రూఫ్ లెవెల్ లో నీరు నిలవకుండా చూడాలని, చెత్తాచెదారం లేకుండా చూడాలని అన్నారు. అందరూ వైద్యాధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి విజయ సారధి, సిపిఓ విజయ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సమత, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివ రంగ ప్రసాద్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీకే జీవితం స్ఫూర్తిదాయకం - వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్


వీకే ఆదినారాయణ రెడ్డి స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఐ నేతలు

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త బ్యూరో

రాయలసీమకు కృష్ణా జలాలు తరలింపు కోసం అనేక ఉద్యమాలు నడిపి, రైతుల పక్షాన చివరిదాకా నిలిచిన ఉద్యమ వీరుడు, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కమ్యూనిస్టుగా కొనసాగిన దివంగత నేత కామ్రేడ్ వి.కె.ఆదినారాయణ రెడ్డి నేటి యువతకు స్ఫూర్తి దాత అని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ కొనియాడారు. శుక్రవారం నగర సిపిఐ కార్యదర్శి ఎన్.శ్రీరాములు అధ్యక్షత జరిగిన వి.కె.ఆదినారాయణ రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా వికె స్మారక స్థూపం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి, సి.మల్లికార్జున, సిపిఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు వై.సూర్యనారాయణరెడ్డిలు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.రాజారెడ్డి, పి.రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, బి.రమణయ్య,ఏ.పద్మావతి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేష్ గౌడ్, నగర అధ్యక్ష్య, కార్యదర్శి గద్దల చిరంజీవి, వి.కృష్ణుడు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులుపార్వతి ప్రసాద్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అద్యక్షులు హనుమంతు రాయుడు ఘనంగా నివాళులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నేతలు జాఫర్, నారాయణస్వామి మాట్లాడుతూ.. కామ్రేడ్ వి.కె.ఆదినారాయణ రెడ్డి ఐదుకల్లు సదాశివన్, నీలం రాజశేఖర్ రెడ్డి, తరిమెల నాగిరెడ్డి లాంటి మహనీయులు ఎంతోమంది అనంతపురం జిల్లా కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. వి.కె.ఆది నారాయణ రెడ్డి, ఐదుకల్లు సదాశివన్, నీలం రాజశేఖర్‌రెడ్డి తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగాలని చెప్పారు. తన జీవితాంతం అనంతపురం జిల్లా కరువుపై పోరాడాడని తాగునీళ్లు, సాగునీళ్ళ కోసం అలుపెరగని పోరాటాలు చేసిన జీవితం ఆయనదని ప్రశంసించారు. అనంతపురంలోని కమలానగర్‌లో నడిచి వెళ్తే వీరుడు, భీముడు అంటూ స్థానికులు వి.కెని కొనియాడే వారిని గుర్తు చేశారు. రాయలసీమ జిల్లాల నాయకత్వానికి ముందుండి నడిపిన నేపథ్యం ఆయనదన్నారు. 1943లో సిపిఐలో చేరిన వీకే జీవిత చరమాంకం వరకు పార్టీకి వెన్నంటి ఉన్నాడన్నారు. అరసేరు గింజల కోసం ఉద్యమం నడిపిన నాయకత్వం అతనిదని, కరువు రెడ్డిగా, నీళ్ల రెడ్డిగా జిల్లా ప్రజలు పిలువబడే వారిని అన్నారు. వి.కె.ఆదినారాయణ రెడ్డి ఉద్యమం చేసినప్పుడల్లా వర్షం వచ్చేదని చమత్కరించారు.

## అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్‌ని గుర్తించాలి

### - రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ


సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

అనంతపురం కలెక్టరేట్, జులై 18 ప్రభాతవార్త

అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్‌ని గుర్తించాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని ఎన్‌పిసి భవనంలో నగరపాలక సంస్థ, అహుడా, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్ర సాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్‌లతో కలిసి మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. అహుడా పరిధిలో అవసరమైన ల్యాండ్ బ్యాంక్‌ని ఎక్కువగా గుర్తించాలని ఆదేశించారు. ఎంఐజీ లేఔట్స్‌ను అభివృద్ధి చేసి ప్రజలకు ప్లాట్లను కేటాయించాలన్నారు. మంచి భూములను నగరానికి దూరంగా కాకుండా దగ్గర్లో వుండేవి చూడాలన్నారు. ఆయా లేఔట్స్‌లో రోడ్లను, డ్రైనేజీలను నిర్మించాలన్నారు. చిన్న మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని, అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. కళ్యాణదుర్గం పరిధిలో ఎస్‌సి కాలనీలలో అభివృద్ధి పనుల కోసం 25 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో సచివాలయ ఉద్యోగులకు సంబంధించి గ్రేడ్2 నుండి గ్రేడ్1కి ప్రమోషన్లను ఇవ్వడం జరుగుతుందని, వారిని డిప్యుటేషన్ ద్వారా నగరపాలక సంస్థలో నియమించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అహుడా పరిధిలో అవసరమైన మరింత ల్యాండ్ బ్యాంక్‌ను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో కాపు, బిసి భవన్‌ల కోసం భూకేటాయింపు చేపడతామన్నారు. శనివారం అహుడ పరిధిలో సమీక్ష నిర్వహించడం జరుగుతు ందని తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గు పాటి వెంకటేశ్వరప్రసాద్ మాటాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కాపు భవన్, బిసి భవన్, ఇండోర్ స్టేడియంలో మరమ్మత్తులు, మున్సిపల్ పార్కులలో నూతన జిమ్ పరికరాలు మరియు ఉన్నవాటికి మరమత్తులు, నగరంలో పెరు గుతున్న జనాభా కోసం సిటీ సర్వీస్ బస్సులు ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ఒక అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కోరారు. అర్బన్ నియోజకవర్గంలోని (133 ఎస్ఎల్ఎఫ్) మహిళా సంఘాల పక్కా భవనాలకు అవసరమైన స్థలం కేటాయించాలని కోరారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ తమ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని, ఎస్‌సి కాలనీలో అభివృద్ధి పనుల కోసం 50 లక్షల రూపాయ లను మంజూరు చేయాలని, వాల్మీకి భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ మాట్లాడుతూ అహుడా పరిధిలోని ఎంఐజీ లేఔట్స్‌లలో అభివృద్ధి పనులు చేపట్టాలని, మడకశిర ఎంఐజీ లేఔట్ ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ బాలస్వామి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్మోహన్‌రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, నగరపాలక సంస్థ ఈఈ షాకిర్, టిడ్కో ఈఈ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో అసంపూర్తి భవనాలను పూర్తి చేస్తాం - ఎమ్మెల్యే అమిలినేని

### పాలవాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సార్సీ సంస్థ తరుపున 50 లక్షల రూపాయలతో అసంపూర్తి భవనాలను పూర్తి చేస్తాం - ఎమ్మెల్యే అమిలినేనికి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్థులు, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు



ప్రజా వేదికలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూలై 18 ప్రభాతవార్త:

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా కళ్యాణదుర్గం మండలం పాలవాయి ఉన్నత పాఠశాల భవనాలను అర్థాంతరంగా ఆపేశారని, గ్రామస్థులు, ఉపాధ్యాయులు విద్యార్థులు మా దృష్టికి తీసుకురావడంతో ఎస్టిమేట్ వేయించామని, ఇదే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఎస్సార్సీ ట్రస్ట్ ద్వారా రూ.50 లక్షలు వెచ్చించి నిర్మిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. ప్రజా వేదికలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సార్సీ ట్రస్ట్ చైర్మన్ గా పాఠశాల భవనాలను మూడు నెలల్లో పూర్తి చేయిస్తామని అందుకు అవసరమైన నగదును మూడు రోజుల్లో పాఠశాల అకౌంట్ కు జమ చేస్తామని హామీ ఇస్తున్నానన్నారు.. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అనేక పాఠశాలల్లో ఇలాగే అసంపూర్తిగా భవనాలు వదిలేశారని, మౌళిక సదుపాయలు కూడా సరిగా లేవని ఇప్పటికే శెట్టూరు పాఠశాలకు డెస్కులు, కరణం చిక్కప్ప పాఠశాలలో వంట గది, టాయిలెట్లు, బాస్కెట్ బాల్ కోర్టు, దురదకుంట పాఠశాలలో వంటగది, టాయిలెట్లు, సింటెక్స్ ఏర్పాటు చేసామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో ఎక్కడెక్కడ ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుని పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.. అడిగిన వెంటనే పాఠశాల భవనాల నిర్మాణాలకు వారి సంస్థ నుంచి 50 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మి స్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, నాయ కులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## రాయలసీమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, జూలై 18, ప్రభాతవార్త

రాయలసీమ జిల్లాలకు 3, 873 కోట్లతో సాగునీరు త్రాగునీరు అందించే హంద్రీనీవా ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్టపల్లిలో నిర్వహించిన ఇంటింటి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హంద్రీనీవా జలాలు వస్తే రాయలసీమలోని 6.03 లక్షల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 866 కోట్ల వ్యయంతో రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 32 కోట్లతో రోడ్లు నిర్మాణల పనులు చేపట్టినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజ నేయులు, కౌన్సిలర్ లక్ష్మీనరసమ్మ, టిడిపి నాయకులు ఉమాపతి, సుధాకర్, మాజీ కౌన్సిలర్ రాజప్ప, సింగల్ విండో డైరెక్టర్ ఆంజనేయులు, గోవిం దు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అందరూ సమన్వయంతో నాగలగుడ్డం తాండా అభివృద్ధికి కృషి చేద్దాం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


మాట్లాడుతున్న ఎ మ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


సమావేశానికి హాజరైన మండల అధికారులు

శింగనమల, జులై 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామాన్ని మండల అధికారులు అందరూ సమన్వయంతో అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాల యంలో ఆమె మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల పరిధిలోని నాగలగు డ్డం తాండా గ్రామాన్ని కేంద్ర ప్రభుత్వం ధర్తీ అబా అభియాన్ కింద ఎంపిక చేసిందని కావున తాండా గ్రామంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని గ్రామానికి కావాల్సిన ప్రత్యేక నిధులు కేటయిస్తున్నారని, అందుకు అనుగుణంగా ఆయా శాఖల అధికారులు ఆ గ్రామంలో కావాల్సిన మౌలిక వసతులపై నివేదికలు అందిస్తే గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామంగా తీర్చి దిద్దుతామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ ఈడి రామాంజినేయులు, తహశీల్దారు శేషారెడ్డి, ఎంపిడిఓ భాస్కర్, టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి షాలిని, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ తెలు గు యువత రాష్ట్ర అధికార ప్రతి నిధి దండుశ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రంలక్ష్మి నారాయణ, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, పసుపుల శ్రీరామిరెడ్డి, శింగనమల ఆయకట్టు అధ్యక్షులు బోయ సత్య నారాయణ, గోరంట్ల మారుతినాయుడు, అనిల్‌కుమార్, సిడిపిఓ చల్లా లలిత, ఎన్ఆర్‌జిఎస్ ఏపిఓ భాగ్యలక్ష్మి, ఎంఇఓ నరసింహరాజు, డాక్టర్ శంకర్‌నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఇ రవీంద్రనాథ్‌రెడ్డి, ఈసి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటరీ సమావేశంలో పాల్గొన్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ


పార్లమెంటరీ సమావేశంలో పాల్గొన్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ మీటింగ్‌లో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ మంత్రి నారాలోకేష్, టీడీపీ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణ దేవరాయలు అధ్వర్యంలో శుక్రవారం ఉండవల్లిలో సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి ఎంపి పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, కేంద్రం నుండి సాధించవలసిన నిధులు, ప్రాజెక్టులు, ప్రజల సంక్షేమానికి సంబంధించిన ముఖ్య అంశాలపై పార్లమెంట్‌లో మేము ఏకగొంతుతో మద్దతుగా నిలబడే వ్యూహంపై సీఎం స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు వారు తెలిపారు.

## వి.కె.వర్ధంతి సందర్భంగా అన్నదానం



వి.కె.వర్ధంతి సందర్భంగా అన్నదానం

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త బ్యూరో

మాజీ ఏఐఎస్‌ఎఫ్ నాయకుల ఆద్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు, సిపిఐ అగ్ర నాయకులు గుత్తి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ వికె ఆదినారా యణ రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు అన్నదానం చేశారు. మొదట కామ్రేడ్ వి.కె.ఆది నారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్‌ఎఫ్ నాయకులు గంటల నారాయణరెడ్డి, తిరుపతయ్య మాట్లాడుతూ.. వికె ప్రజా పోరాటాల ను వివరిం చారు. కరువు నివారణ కోసం రాజీలేని పోరాటాలు, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఫ్యాక్షనిస్టులకు వ్యతిరేకంగా గట్టిగా గళం విప్పిన వీ.కే.ఆదినా రాయణ రెడ్డి ఉద్యమ స్ఫూర్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పెద్దవడుగూర్ వై. సూర్యనారాయణ రెడ్డి, జిల్లా మాజీ సైనికుల సంఘం గౌరవాధ్యక్షులు వి.కె.రంగారెడ్డి, రిటైర్డ్ టెలికం డీజీఎం విశ్వనాథ్, యు.రామచంద్రారెడ్డి, పి.అజయ్‌కుమార్, మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కెప్టెన్ షేకన్న, కందుకూరు మస్తాన్, మాజీ ఏఐఎస్‌ఎఫ్ నాయకులు ముష్టి కోవిల సూర్యనారాయణ, మాజీ ఇరిగేషన్ ఇంజనీర్ రమణ, మాజీ ఏఐఎస్‌ఎఫ్ నాయకులు పి.నాగరాజు, బి.రామ్మోహన్, ఎస్.తిరుపతయ్య, ఏఎస్ఐ ఓబుళపతి, తిరువీదుల జగదీష్, డి.కులయప్ప, డి.అల్ల భకాష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు తలారి రామాంజనేయులు, రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి, రేపటి రామాంజనేయులు, శివయ్య, సనప రామకృష్ణ, అడ్వకేట్ గాజుల ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.